సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
బుధవారం 20 డిసెంబర్ 2023 : పేజీలు 8


### సిసిఎస్-సైబర్ క్రైమ్స్-డిడి-ఉమెన్ సేఫ్టి వింగ్‌లతో

# నగర పోలీస్ కమిషనర్ రివ్యూ మీటింగ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃనగర పోలీస్ కమీషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివవాసరెడ్డి మొట్ట మొదటిసారిగా తన కార్యాలయంలో ప్రత్యేకంగా సి.సి.ఎస్.,సైబర్ క్రైమ్స్,డి.డి.,ఉమెన్ సేఫ్ట్ వింగ్‌తోపాటు అన్ని విభాగాల విచారణ అధికారులు,సి.సి.ఎస్.,సైబర్ క్రైమ్స్,ఎస్.హెచ్.ఓస్.,అన్ని ఉమెన్స్ పోలీస్ స్టేషన్స్,టీమ్ ఇన్‌చార్జీలతోకల్సి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ సి.పి. క్రైమ్స్,సిట్ డా. గజారావు భూపాల్, డి.డి. డి.సి.పి. శిల్పవల్లీ,ఉమెన్స్ సేఫ్ట్ వింగ్ డి.సి.పి. డి. కవిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సమావేశంలో సి.సి.ఎస్.ను అప్‌గ్రేడ్‌చేసి,నిపుణులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చి,విచారణను శరవేగంగా చేపట్టేందుకు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఛార్జీషీట్‌లను ఫైలింగ్ చేయడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని,విచారణను త్వరగా పూర్తి చేయాలని,ప్రతి కేసును క్షుణ్ణంగా పరిశీలించి,నిందితులకు కోర్టులో శిక్షపడేవిధంగా పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. నగర పోలీస్ విభాగంలో సి.సి.ఎస్. మేజర్ విభాగంఅని,ప్రతి విభాగంలో స్కిల్ నిపుణులను వెలికితీసి,ఏవరైతే మోసాలకు పాల్పడుతున్నరో,వారిమీద కఠిన చర్యలు తీసుకునేవిధంగా వ్యవహారించాలని నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి సూచించారు.

### ఆటో డ్రైవర్‌లకు

## 10 వేల జీవన వేతనం ఇవ్వాలి

-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




కాప్రా,మేజర్ న్యూస్ :ఆటో డ్రైవర్ లకు పది వేల జీవన వేతనం ఇవ్వాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.మహిళకు ఉచిత ప్రయాణం ద్వారా ఆటో డ్రైవర్ తమ కుటుంబ పోషణ కోసం ఇబ్బంది పడుతున్నారు అని ప్రతి నెలా దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.అని ప్రభుత్వం వెంటనే జీవన వేతనం ఇవ్వాలి అని ఆయన అన్నారు.కాప్రా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తన దృూఎష్టికి వచ్చిన ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు లక్ష్మీనారాయణ, నాగేష్ గోవింద్, శ్రీ రాము, ఆంజనేయులు, గోవర్ధన్, శేషయ్య,అనిల్,రమేశ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో రెండోరోజూ కొనసాగిన ఆక్రమణల తొలగింపు



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మాదాపూర్ అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలను బల్దియా అధికారులు చెప్పినట్లుగానే కూల్చేస్తున్నారు. మూడు బ్రాఎందాలుగా ఏర్పడి 5 జేసీబీల సాయంతో నాలుగు భవనాలను కూల్చివేశారు. టౌన్ప్లానింగ్ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు, సెట్బ్యాక్లు లేకుండా నిర్మిస్తున్న బిల్డర్లకు ముందుగానే అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.మాదాపూర్ డివిజన్ అయ్యప్ప సొసైటీలో విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ కట్టడాలపై జీహెచ్‌ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రెండవ రోజు కూడా కూల్చివేతలు కొనసాగించారు. టౌన్ ప్లానింగ్ సెక్షన్ నుండి ఎలాంటి అనుమతులు లేకుండా సెట్ బ్యాక్ లు కూడా లేకుండా కడుతున్న బిల్డర్లకు గతంలోనే హెచ్చరికలు జారీ చేసినా.. నిర్మాణాలు ఆపక పోవడంతో సోమ, మంగళవారాల్లో టీపీఎస్ సిబ్బంది కూల్చివేతలు చేపట్టారు. అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై ఏమాత్రం ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఇప్పటికే పలువురికి నోటీసులు కూడా ఇచ్చామని, రానున్న వారం రోజుల్లో మరిన్ని అక్రమ నిర్మాణాలను కూల్చివేయనున్నట్లు టీపీఎస్ అధికారులు తెలిపారు. కూల్చివేతలకు సంబంధించి నోడల్ ఆఫీసర్ సురేష్, ఏసీపీ మల్లిఖార్జున్ పర్యవేక్షిస్తున్నారు.

# కొరివి కృష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి వేడుకలు







సికింద్రాబాద్ మేజర్ న్యూస్; ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1వ మేయర్ కొరివి కృాఎష్ణస్వామి ముదిరాజ్ 56వ వర్ధంతి వేడుకలు రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నాగేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జేబీఎస్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మహానేతకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొరివి కృాఎష్ణస్వామి ముదిరాజ్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు కొరివి కృాఎష్ణస్వామి మీడియాతో మాట్లాడుతూ రజాకార్లను ఎదిరించి తెలుగు పాఠశాలలు ప్రారంభించిన మొదటి వ్యక్తి, బీసీలందరికీ కుల సంఘాలు ఏర్పాటు చేసిన మహనీయుడు ఈ మహానేతకు ప్రతి భారతీయుడు నివాళులు అర్పించాలని అన్నారు. సంఘాలు. అతను గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, స్వాతంత్ర్య పోరాట సమయంలో ఆంధ్రప్రదేశ్లో చాలా సమావేశాలు నిర్వహించారని కూడా ఆయన తెలిపారు. ఈ 56వ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ బండా ప్రకాష్ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఈ మహానేతకు నివాళులు అర్పించడమే కాకుండా ఆయన సిద్ధాంతాలను పాటిస్తూ సమాజాభివృాఎద్ధికి పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్ ముదిరాజ్, అశోక్ ముదిరాజ్, సత్యనారాయణ ముదిరాజ్, సురేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.

# శబరిమలైలో స్వాములు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పాలకులు పరిష్కరించాలి

## -అయ్యప్ప ఐక్య వేదిక డిమాండ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃశబరిమలైలో అయ్యప్పస్వాములపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు,శబరిమలైలో అయ్యప్పస్వాములకు కనీస వసతులు కల్పించేందుకు రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు తగిన చొరవ తీసుకోవాలని అయ్యప్ప ఐక్య వేదిక విజ్ఞప్తి చేసింది. మంగళవారం ఉస్మాన్‌గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవా సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో నగరానికి చెందిన పలువురు గురుస్వాములతోకల్సి శబరిమలైలో స్వాములు ఏదుర్కొంటున్న ఇబ్బందులపై అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతినిధులు బుచ్చిరెడ్డి గురుస్వామి, బాలకృష్ణ గురుస్వామి,క్యాతం రాధాకృష్ణ గురుస్వామి, ప్రేమ్‌గాంధీ గురుస్వాములు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ శబరిమలైలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడంతో రెండు తెలుగు రాష్ట్రాల అయ్యప్పస్వాములు ఆనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని వారు ఆందోళనను వ్యక్తం చేశారు. అన్న ప్రసాదం,మంచినీరు,రవాణా సౌకర్యం,వైద్య సదుపాయాలు లేకపోవడంతో స్వాములు చాలా కష్టాలు పడుతున్నారని,తక్షణమే కేరళ ప్రభుత్వం తగిన జోక్యం చేసుకోవాలన్నారు. అయ్యప్పస్వాముల వాహనాలకు ఉచిత ప్రవేశం కల్పించాలని,అందుకు కేంద్రం,కేరళ ప్రభుత్వంతో రెండు తెలుగు రాష్ట్రాలు జోక్యం చేసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. దీక్ష తీసుకున్న వారిపై ఆనేక ఆంక్షలు విధిస్తున్నారని,ఈ నిబంధనలను ఆపాలని,లేనిపక్షంలో తమ వేదిక ఉధ్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం శబరిలోని నిలక్కాల్‌వద్ద అయ్యప్పస్వాములకోసం ఐదు ఏకరాల భూమిని కేటాయించేవిధంగా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తగిన జోక్యం చేసుకుని స్థలాన్ని కేటాయించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. శబరికివెళ్ళి అయ్యప్పసావుములు అనుకోకుండా ప్రమాదంలో మృతి చెందితే,మృతుల కుటుంబాలకు రూ.25లక్షల ఏక్స్‌గ్రేషియాను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాజన్ గురుస్వామి,బసవేశ్వర గురుస్వామి,శేరణ్‌దాస్ గురుస్వామి,మురళి గురుస్వామి,శ్రీనివాస్ గురుస్వామి,సింహం గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వైకల్యం ఉన్నవారిలో ఉత్సాహం నింపేందుకు వీల్‌చైర్ సల్సా డాన్స్





హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఫిజియోథెరపీ అనగానే ఏవో రకరకాల వ్యాయామాలు చేయిస్తారని, ఒకే లాంటివి పదే పదే చేయాల్సి ఉంటుందని అనుకుంటారు. దీర్ఘకాల చికిత్సలు అవసరమై, కొంత వైకల్యం ఉన్నవారిలో డిప్రెషన్ బాగా పెరిగిపోతుంది. దీన్ని అధిగమించి, అలాంటివారినీ సామాజిక జీవనంలోకి తీసుకొచ్చేందుకు ఉచ్చ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ సంస్థ తమ గచ్చిబౌలి కేంద్రంలో వీల్చైర్ సల్సా అనే ఓ విప్లవాత్మక కార్యక్రమం చేపట్టింది. తమ జీవితాల్లో ఫిజియోథెరపీ తీసుకురాగల సానుకూల మార్పులను ఆహ్వానించేలా.. బాధితులతో డాన్సులను ఆస్వాదింపజేసి, వారిలో ఉన్న అన్ని రకాల సామర్థ్యాలను వెలికితీసేందుకు ఈ అసాధారణ కార్యక్రమం నిర్వహించింది. ఫిజియోథెరపీతో పాటు నృాఎత్యాన్ని కూడా కలగలిపి ఈ కార్యక్రమాన్ని డిజైన్ చేశారు.ఈ సందర్భంగా ఉచ్చ్వాస్ ట్రాన్సిషనల్ కేర్ డైరెక్టర్, న్యూరో రీహాబిలిటేషన్లో ప్రముఖుడు అయిన డాక్టర్ విజయ్ బత్తిన మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో పేషెంట్లు సాధారణంగా వేసుకునే లేత నీలిరంగు, ఇతర దుస్తులు కాకుండా తమకిష్టమైన రంగురంగుల దుస్తులు వేసుకుని, ఈ కార్యక్రమం ద్వారా తమలో ఉన్న టాలెంటును బయటపెట్టారు. ముందుగా మంచి సంగీతం వినిపించి, వారిలో స్ఫూర్తిని నింపారు. బ్రెయిన్ స్ట్రోక్, హెడ్ ఇంజ్యూరీ, స్పైనల్ కార్డ్ ఇంజ్యూరీ అయ్యి, వాటి నుంచి కోలుకుంటున్న పది మందితో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా వాళ్లంతా 45 నిమిషాల పాటు మూడు కార్యక్రమాలు చేశారు. వాటిలో వీల్చైర్ సల్సా డాన్స్, చిన్న చిన్న గేమ్స్ ఆడటం, పాటలు పాడటం లాంటివి ఉన్నాయి. ఇవన్నీ చక్రాలకుర్చీలో కూర్చునే చేశారు. సాధారణంగా ఫిజియోథెరపీ అనగానే ఒకే రకం వ్యాయామాలు పదే పదే చేయిస్తామనుకుంటారు. వాళ్లు ఒక గదిలో కూర్చుని ఇలా థెరపీ చేస్తే అంత మంచి ఫలితాలు రావన్నది శాస్త్రీయంగా రుజువైంది. దానివల్ల వాళ్లు నలుగురితో కలవలేరు, పండుగల్లో పాల్గొనలేరు. దానికితోడు వైకల్యంతో ఉన్నవారు బాగా డిప్రెషన్కు గురయ్యే అవకాశం ఉంటుంది. ఈ మూసధోరణిని అధిగమించేందుకు ఈ కార్యక్రమం చేపట్టాంఅని తెలిపారు.

# విఎన్ఆర్ వీజేఐఈటిలో ఆరంభమైన స్మార్ట్ ఇండియా హ్యాక్ నాథ్ 2023 తుది పోటీ




నిజాంపేట్ మేజర్ న్యూస్ :విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో స్మార్ట్ ఇండియా హ్యాక్ నాథ్ 2023 సాఫ్ట్వేర్ ఎడిషన్ గ్రాండ్ ఫినాలే మంగళవారం ప్రారంభమైంది. నోడల్ సెంటర్ గా ఉన్న కళాశాల ప్రాంగణంలో 36 గంటల పాటు నిర్విరామంగా జరగనున్న ఈ కార్యక్రమ ప్రారంభానికి ఏఐసిటిఈ తరవున నోడల్ సెంటర్ హెడ్ యోగేష్ వాద్వాని, నూడల్ సెంటర్ సమన్వయకర్త శివ సిరిపోలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో జల్ శక్తి మంత్రిత్వ శాఖలోని నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా కి చెందిన పియూష్ గుప్తాతో సహా రూర్కిలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ, సెంట్రల్ గ్రాండ్ వాటర్ బోర్డ్, సెంట్రల్ వాటర్ కమిషన్ లకి చెందిన పలువురు నిపుణులు పాల్గొన్నారు. ఈ హ్యాక్ నాథ్ జల్ శక్తి మంత్రిత్వ శాఖకి సంబంధించిన సమస్యలపై సమస్యలకి పరిష్కారాలు రూపొందించడానికి దేశం నలుమూలల నుంచి సుమారు 150 మంది విద్యార్థిని విద్యార్థులు 25 జట్లుగా పాల్గొన్నారని నోడల్ సెంటర్ ఇన్చార్జ్, సి ఎస్ ఈ ఏఐఎంఎల్ అండ్ లాట్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కౌసర్ నిఖత్, సిఎస్ఇ డి ఎస్ సి ఎస్ అండ్ ఎయిడ్ విభాగానికి చెందిన సహాయచార్యులు, హ్యాక్ నాథ్ సమన్వయకర్త ఏ సునంద తెలిపారు. నోడల్ సెంటర్ హెడ్ యోగేష్ వాద్వాని మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాక్ నాథ్ ప్రపంచంలోనే అత్యంత పెద్దదైన పోటీ అని, ఇటువంటి హ్యాక్ నాథ్ లలో పాల్గొని నవకల్పనలపై దృాఎష్టి సారించటం నేటితరం విద్యార్థులకు అత్యవసరమని అభిప్రాయపడ్డారు. నోడల్ సెంటర్ సమన్వయకర్త శివ సిరిపోలు మాట్లాడుతూ స్మార్ట్ ఇండియా హ్యాక్ నాథ్ 2023 విధి విధానాలను వివరిస్తూ విద్యార్థుల క్రమశిక్షణతో పాల్గొని నోడల్ కేంద్రమైన విఎన్ఆర్ వీజేఐఈటిలో కళాశాలలో ఉన్న సౌకర్యాలను తగురీతిలో వాడుకొని పాల్గొనాలని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. దేశవ్యాప్తంగా 47 మోడల్ కేంద్రాలు ఎంపికవగా తెలంగాణ రాష్ట్రంలోని నాలుగుఇంటిలో ఒకటిగా





తమ కళాశాలను నోడల్ కేంద్రంగా ఎంపిక చేసినందుకు ప్రధానాధ్యాపకులు డాక్టర్ సి డి నాయుడు, సంచాలకులు డాక్టర్ బి చెన్నకేశవరావు, ఏఐసిటిఈ కి కృాఎతజ్ఞతలు తెలిపారు. వివిధ నోడల్ కేంద్రాలలోనే విద్యార్థి జట్లు, పరిశ్రమ నిపుణులు, డిజైన్ మెంటార్లు, న్యాయ నిర్ణేతల సాయంతో 2017 నుంచి స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ ఏట నిర్వహించబడుతోందని నిర్వాహకులు తెలిపారు.

# పేదల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి : కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : పేదల శ్రేయస్సు కోసం నిరంతరం కృాఎషి చేస్తానని, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృాఎద్ధికి ప్రభుత్వం సహకరించాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే కేపీ. వివేకానందను కలిసి విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు నాపై చూపే ప్రేమ, అభిమానం వెలకట్టలేనిదని, ఈ అభిమానంతోనే ఇంతటి అఖండ విజయాన్ని కట్టబెట్టారన్నారు. ఇంతటి విజయంతో నియోజకవర్గ అభివృాఎద్ధిపై నాపై మరింత భారం పెరిగిందన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నాయకుల విస్తృత సమావేశం నిర్వహించిన కొలన్ హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఓటమిపై కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కొలను హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొలన్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. అనంతరం కొలను హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఎవరు కూడా నా ఓటమితో అధైర్పడవద్దని నా గెలువు కోసం ప్రతి కార్యకర్త తమ శక్తి వంచన లేకుండా పనిచేశారని తెలిపారు . మనం గెలవకపోయినప్పటికీ ఇక్కడ మనము ప్రతిపక్షంగా పోరాడుతామని ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహ పడరాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇక్కడ మనము అభివృాఎద్ధి సాధిస్తామని రాబోవు ఎన్నికలకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు, సీనియర్ మహిళా నాయకురాలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోల్కొండలోని మోతి దర్వాజాలో పర్యటించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ మంగళవారం గోల్కొండలోని మోతి దర్వాజాలో జలమండలి అధికారులతోకల్సి డీ సిల్టింగ్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. అనంతరం సాలార్ బ్రిడ్జిలో రీ మోడలింగ్ వర్క్ ఆఫ్ వి.డి.సి.సి. రోడ్డు బేక్‌వెల్‌నుంచి సాలార్ బ్రిడ్జివరకు చేపడుతున్న పనులనుకూడ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,జల మండలి అధికారులు పాల్గొన్నారు.

# టీఎస్ ఆర్టీసి ఎస్‌డబ్ల్యూసి-ఐఎన్‌టియుసి యూనియన్ ప్రధాన కార్యదర్శిగా కొమిరెల్లి రాజిరెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ మరియు వర్కర్స్ యూనియన్ ఎస్ డబ్ల్యూ సి- ఐ ఎన్ టి సి ప్రధాన కార్యదర్శిగా కోమిరెల్లి రాజిరెడ్డి నియమితులైనారు. ఈ మేరకు ఐఎన్టీయూసీ అధ్యక్షులు సంజీవ రెడ్డి నివాసంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రకటించారు. ఎస్ డబ్ల్యూ సి నాయకత్వం మరియు ఎంప్లాయీస్ యూనియన్ కు రాజీనామ చేసి ఎస్ డబ్ల్యూ సి

### ఎండి సజ్జనార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన నూతన కమిటీ

-ఐఎన్టీయూసీ లో చేరుతున్నట్లు ఇటీవల సభాముఖంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. రాజిరెడ్డి నాయకత్వంలో నాయకులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని విషయాలు చర్చించుకున్న అనంతరం ఈ ఉమ్మడి యూనియన్ కార్యవర్గాన్ని ప్రకటించారు. జి.సంజీవ రెడ్డి ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షులు , చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి స్టాఫ్ వర్కర్స్ యూనియన్ కు కార్యనిర్వాహక అధ్యక్షులుగా సయ్యద్ మహామూద్, చీఫ్ వైస్ ప్రెసిడెంట్ బెన్ సుశీల్, ఉపాధ్యక్షులు జక్కుల మల్లేశం,కోట నీలిమా, జి సత్యనారాయణ రెడ్డి, పి సుదర్శన్, ప్రధాన కార్యదర్శికొమిరెల్లి రాజిరెడ్డి. అడిషనల్ జనరల్ సెక్రటరిగా అబ్రహాం,హఫీజ్ ఖాన్,డిప్యూటి జనరల్ సెకటరి గోపాల్.సుబాష్ లను ప్రకటించారు. నూతనంగా ఏర్పడ్డ కార్యవర్గం మంగళవారం టి ఎస్ ఆర్ టి సి ఎండి సజ్జనార్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఆయన అభినందించారు.

## అయ్యప్ప దేవాలయం న్యూ బోయినపల్లిలో రాగ ఫైన్ ఆర్ట్స్ అకాడమీ శిష్యులు సంప్రదాయ



నృత్యాలతో అలరించారు. బాలాలను అభినందించి నిర్వాహకులు మేమెంటోలను ప్రదానం చేశారు. అకాడమీ 9వ ప్రదర్శన ఇది. రాగ రంజని అకాడమీ డైరెక్టర్ ను ఘనంగా సత్కరించి మెమెంటో ప్రదానం చేశారు. రాగ రంజని డైరెక్టర్ కు ఇది 84వ అవార్డు. కీర్తన;యశస్వి;నిఖిత;ఉదయ భాను; క్రితి; రియా;పాలక్; వాహిని - తమ నృాఎత్యాలతో సంకీర్తనలతో సమ్మోహనం చేశారు. ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



కాప్రా, మేజర్ న్యూస్‌జవాన్ కాలనీలో వార్త రిపోర్టర్ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అయ్యప్ప స్వామి విగ్రహానికి పంచామ్రుతాలతో అభిషేకం చేశారు. మహా పడి పూజ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వామియే శరణం అయ్యప్ప.. శరణంశరణం అయ్యప్ప.. స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ మహపడిపూజ మహోత్స వానికి పెద్దఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామస్మర ణం, భజన పాటలు, భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, ప్రజా ప్రతి నిధులు, అయ్యప్ప స్వాములు, భక్తులు, కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ కమేల బస్తీలో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :బషీర్బాగ్ సమీపంలోని ఓల్డ్ కమెల బస్తీలో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లు , డ్రైనేజీ పనులను మంగళవారం కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ , సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా బస్తీలో ప్రజల సౌకర్యార్థం చేపట్టాల్సిన పనులను బస్తీ వాసులను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న రోడ్లు , డ్రైనేజీ నాణ్యతల విషయంలో రాజీ పడవద్దు అని ఎం సి హెచ్ ఏ ఈ దివ్యకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అశ్విన్ ,మురళి, జీకే రెడ్డి , మహమ్మద్ జాహిద్ , షేక్ ఈ డ్రెస్ ,సమీర్ జైన్ ,సయ్యద్ సోఫి తదితరులు పాల్గొన్నారు.

### సమగ్ర ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' ఆవిష్కరణ

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్జీఐసీఎల్) 'రిలయన్స్ హెల్త్ గ్లోబల్' అనే హెల్త్‌కేర్ పాలసీని ప్రారంభించినట్లు రిలయన్స్ జనరల్ ఇన్సూరెన్స్ సీఈవో రాకేష్ జైన్ తెలిపారు. భారతీయులకు గ్లోబల్ హెల్త్‌కేర్‌ను అందుబాటులోకి తీసుకురావడానికి రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పాలసీ హెల్త్ అసమానమైన ఫీచర్లను కలిగి ఉందన్నారు. ఆరోగ్య బీమా ఆఫర్ల ల్యాండ్‌స్కేప్‌ను పునర్నిర్వచించిందని తెలిపారు. క్యాన్సర్, బైపాస్ సర్జరీ వంటి క్లిష్టమైన అనారోగ్యాలతో సహా విదేశీ చికిత్స కోసం దాని సమగ్ర కవరేజీకి మించి, ఈ పాలసీ దాని అసాధారణమైన దేశీయ కవరేజీకి ప్రత్యేకంగా నిలుస్తుందని తెలిపారు. అపరిమిత మొత్తం బీమాతో ఇది పాలసీదారులకు అసమానమైన భద్రత, మనశ్శాంతిని అందిస్తూ ఆరోగ్య బీమా నమూనాను పునర్నిర్వచిస్తుందని పేర్కొన్నారు. ఆసుపత్రిలో చేరే ముందు, పోస్ట్, సెకండ్ ఒపీనియన్, యాక్సిడెంటల్ రిహాబిలిటేషన్‌ను కవర్ చేయడం ద్వారా ఎయిర్ అంబులెన్స్ నుంచి అవయవ దాత ఖర్చుల వరకు అన్నీ కలిసిన ప్రయోజనాలతో రిలయన్స్ హెల్త్ గ్లోబల్ మనశ్శాంతిని నిర్ధారిస్తుందన్నారు.




సోమాజిగూడ,మేజర్ న్యూస్ :మలబార్ గోల్డ్ డైమండ్స్, ప్రముఖ జ్యువెలరీ రిటైలర్, 100% ట్రేస్ చేయగల 'రాండ్‌ప్యూర్' బంగారాన్ని సోర్స్ చేయడానికి ప్రపంచంలోనే అగ్రగామి బంగారం మరియు వెండి రిఫైనర్‌లలో ఒకటైన రాండ్ రిఫైనరీతో భాగస్వాములు. మలబార్ గోల్డ్ డైమండ్స్, ఎం.డి - ఇంటర్నేషనల్ ఆపరేషన్స్, షామ్‌లాల్ అహమ్మద్, ప్రవీణ్ బైజ్‌నాథ్ (సీ .ఈ. ఓ- రాండ్ రిఫైనరీ) నుండి 100% గుర్తించదగిన మరియు నైతికంగా లభించే " బంగారాన్ని మిస్టర్ డీన్ సమక్షంలో అందుకున్నారు. సుబ్రమణియన్ - రాండ్ రిఫైనరీ) మరియు మలబార్ గోల్డ్ డైమండ్స్ నుండి ఇతర సీనియర్ అధికారులు. ఈ మేరకు ప్రతినిధులు మాట్లాడుతూ లండన్ బులియన్ మార్కెట్ అసోసియేషన్ చే గుర్తింపు పొందిన, రాండ్ రిఫైనరీ దక్షిణ అర్ధగోళంలో ఏకైక రిఫరీ హోదా రిఫైనర్‌గా ప్రత్యేక హోదాను కలిగి ఉందని అన్నారు. 100% గుర్తించదగిన మరియు ధృాఎవీకరించబడిన ' ర్యాడ్ ' గోల్డ్‌ను ఉత్పత్తి చేయడానికి అంకితభావంతో పరిశ్రమ ప్రమాణాలను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ర్యాండ్ రిఫైనరీతో మా అనుబంధం మరియు రాండ్‌ప్యూర్ బంగారం సేకరణ ద్వారా, మేము కఠినమైన పరిశ్రమ నిబంధనలకు అనుగుణంగా ఉండే బంగారాన్ని ఎంచుకోవడం ద్వారా బాధ్యతాయుతమైన మరియు నైతిక వనరులకు మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తున్నాము అని మలబార్ గ్రూప్ చైర్మన్, . అహమ్మద్ వ్యాఖ్యానించారు. 12 దేశాలలో 335 స్టోర్‌లతో, మలబార్ గోల్డ్ డైమండ్స్ ప్రపంచవ్యాప్తంగా 6వ అతిపెద్ద జ్యువెలర్‌గా కొనసాగుతోందని అన్నారు. 1993లో మలబార్ గ్రూప్ ప్రారంభమైనప్పటి నుండి ఈ.ఎస్.జి (పర్యావరణ, సామాజిక పాలన) చొరవ ప్రాథమిక నిబద్ధతగా ఉంది, నికర లాభాలలో 5% ప్రతి దేశంలో కార్యకలాపాలకు కేటాయించబడిందని అన్నారు.

## ఎల్ ఐ ఓ యాప్‌ని విడుదల చేసిన లీడర్స్ ఫర్ ఇండియా



హైదరాబాద్,మేజర్ న్యూస్ : మొహ్నిష్ యెర్రా 2022లో స్థాపించిన సభ్యులు-మాత్రమే కలిగిన సంఘం, లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ (). వ్యాపార నాయకులు, వ్యవస్థాపకులు ఏంజెల్ ఇన్వెస్టర్లను పరస్పరం వృాఎద్ధి కోసం వారి సామూహిక వనరులను ఉపయోగించుకోవడానికి ఏకం చేసింది. ఒక వ్యాపార యాక్సిలరేటర్ మరియు స్టార్టప్ ఇంక్యుబేషన్ ప్లాట్‌ఫారమ్గా పనిచేస్తుంది. సమర్థవంతమైన నెట్వర్కింగ్ మెంటర్షిప్ ద్వారా ప్రత్యేకమైన వృా ఎత్తిపరమైన అవసరాలు మరియు ఆకాంక్షల ఆధారంగా వ్యక్తిగతీకరించిన రీతిలో ముఖాముఖి మద్దతును అందిస్తుంది. కమ్యూనిటీ సంభాషణలను విప్లవాత్మకంగా మార్చడానికి అర్థవంతమైన కనెక్షన్లను ప్రోత్సహించడానికి కొత్త యాప్ విడుదల చేయబడింది. దూరదృాఎష్టితో కూడిన విధానంతో, యాప్ భాగస్వామ్య స్థలంలో వ్యక్తులను దగ్గరికి తీసుకురావడానికి రూపొందించబడిన ఫీచర్ల శ్రేణిని పరిచయం చేస్తుంది, సౌకర్యవంతమైన నెట్వర్కింగ్ అనుసంధానితను అనుమతిస్తుంది. గత 18 నెలల్లో, లీడర్స్ ఫర్ ఇండియా ఆర్గనైజేషన్ 104 మంది సభ్యులతో వర్ధమాన సంఘంగా అభివృాఎద్ధి చెందింది, ఇందులో పరిశ్రమ నాయకులు, వ్యాపార అనుభవజ్ఞులు, గుర్తింపు పొందిన నిపుణులు ప్రభావవంతమైన వ్యక్తుల మొత్తం ఆస్తుల విలువ ఛ25,000+ కోట్ల గా ఉంది. 16 విభిన్న వ్యాపార అవకాశాల కోసం ఛ20 కోట్లకు పైగా పంపిణీ చేసింది. అదనంగా, సంపద నిర్వహణలో కూడా అత్యుత్తమంగా ఉంది, సభ్యుల ఆర్థిక ఆరోగ్యాన్ని నిర్ధారించడానికి ఛ19 కోట్ల ఆర్థిక ఉత్పత్తులను పర్యవేక్షిస్తుంది. తమ సంపద నిర్వహణ విభాగంలో లో ఛ9.05 కోట్లను నిర్వహిస్తుంది మరియు ల్యాండ్ ప్రాజెక్ట కోసం ఛ9.8 కోట్లను సులభతరం చేసింది. మోహ్నిష్ కూడా 18 కంపెనీల ఆకట్టుకునే పోర్ట్ఫోలియోతో వ్యక్తిగత పెట్టుబడి వాహనం, మైకాప్ ( ) ఇన్వెస్ట్మెంట్స్ ను నిర్వహిస్తున్నారు.

## భాషాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి ఎంతో అవసరం

### బహదూర్ పుర మండల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహ్మద్ ముఖ్రిమ్



చార్మినార్, మేజర్ న్యూస్:భాషాభివృాఎద్ధికి ఉపాధ్యాయుల కృాఎషి ఎంతో అవసరమని బహదూర్ పుర మండల డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహ్మద్ ముఖ్రిమ్ అన్నారు. మంగళవారం నాడు బహదూర్ పుర మండల భాషా కాంప్లెక్స్ సమావేశం ఉన్నతి అభ్యసనాభివృాఎద్ధి కార్యక్రమం తెలుగు కార్యక్రమం హరిబౌలి లోని రిఫాయే ఆం ఉన్నత పాఠశాల లో జరిగిన సమావేశాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మాతృాఎ భాష తర్వాత ద్వితీయ భాష ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. విద్యార్థులకు చదవడం, చదివింది అర్థం చేసుకోవడం, అర్థం చేసుకున్నది వ్యక్తపరచడం ఉన్నతి యొక్క మూల సూత్రాలని అన్నారు. బహదూర్ పుర డిప్యూటీ ఐ.ఓ హరినారాయణ,షా గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాజీద్‌అలీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అఫ్జల్ గంజ్ ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్టు కాంప్లెక్స్ ఇన్చార్జ్ పీ.ఎల్.పద్మజా కుమారి, రిఫాయే ఆం ఉన్నత పాఠశాల ఇన్చార్జి హెచ్.ఎం.మధుసుదన్, రిసోర్స్ పర్సన్ లు డాక్టర్.ఎస్. విజయ భాస్కర్, వి.కరుణాకర్ రెడ్డి, మీనాకుమారి, ఉప్పల కవిత , ఉపాధ్యాయులు డాక్టర్ శ్రీవాటి శ్రీనాథ్, కె.నరసింహాచారి, ఇ.బానురేఖ, ఆర్.శ్రీలత, బబిత, డిఆర్పి శ్రీనాథ శర్మ బహదూర్ పుర మండల తెలుగు పండితులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

## విల్సన్ రావు కవిత్వం ఆవిష్కరణ

ముషీరాబాద్/రవీంద్ర భారతి మేజర్ న్యూస్‌రవీంద్ర భారతిలో కొమ్మవరపు విల్సన్ రావు కవిత్వం నాగలి కూడా ఆయుధమే పుస్తకావిష్కరణ సభ జరిగింది. దార్ల వెంకటేశ్వర్ రావు;పద్మశ్రీ ఇనాక్;కే.శ్రీనివాస్;కే. శివా రెడ్డి;కోయి కోటేశ్వర రావు;మామిడి; ఎం.నారాయణ శర్మ; ఎం.వీ. రామిరెడ్డి;యాకూబ్;జెల్డి విద్యాధర రావు-అతిథులుగా పాల్గొన్నారు కవి విల్సన్ రావును అతిథులు అభినందించారు.

### శ్రీ సూర్యగిరి ఎల్లమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

మహేశ్వరం,మేజర్‌న్యూస్:తుక్కుగూడ మున్సిపాలిటీ రావి రాలలో శ్రీ సూర్యగిరి ఎల్ల మ్మదేవాల యలంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిప్రత్యేక పూజలు నిర్వహించరు.

**CHANGE OF NAME**

I,KURRARAM DIVYAVANI H.N.O. 17-22/23 VINAYAK NAGAR, PEERZADIGUDA, GHATKESAR, MEDCHAL,TS-098, CHANGED MY NAME AS DIVYAVANI KARRE D/o BALNARSAIAH KURRARAM

# ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడి సమన్లు జారీ చేయడం సిగ్గులేని కుట్ర




- ఈడీ సమన్లు తక్షణమే ఉపసంహరించుకోవాలి
- కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ
- ఢిల్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తే తాట తీస్తాం
- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరిక

హిమాయత్ నగర్,మేజర్ న్యూస్ :కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్న బీజేపీ ఆదేశానుసారమే ఈడి ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సమన్లు జారీచేసి 'సిగ్గులేని కుట్ర' కు పాల్పడుతుందని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ ఆరోపించారు. అరవింద్ కేజ్రీవాల్ పై నకిలీ, బోగస్, చట్టంలో నిలకడలేని కేసులు పెట్టి ఢిల్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలు చేస్తే తట తీస్తామని అయన హెచ్చరించారు. ప్రధాని మోడీ మిడతల దాడికి బయపడేదిలేదని, నిజాయతీకి మారుపేరైన అరవింద్ కేజ్రీవాల్ కు దేశ ప్రజలు, ఆప్ శ్రేణులు అండగాఉంటారని అయన చెప్పారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు జారీ చేసిన ఈడి సమన్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ మంగళవారం టాంక్ బండ్, అంబెడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించింది. ఆప్ శ్రేణులు ప్లకార్డులు చేతబూని కేంద్ర బీజేపీ ప్రభుత్వానికి వ్యతరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేసారు. ఈ ప్రదర్శనకు డాక్టర్ దిడ్డి సుధాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఢిల్లీ పాలనా విధానం చూసి మోడీ భయం, ద్వేషం పెంచుకొని అరవింద్ కేజ్రీవాల్ పై ఈడి దాడులు చేయిస్తున్నాడని తెలిపారు. ఏ సంబంధంలేని అరవింద్ కేజ్రీవాల్ కు ఢిల్లీ లిక్కర్ స్కాంలో సాక్షిగా పిలిపించారా లేదా అనుమానితుడిగా పిలిపించారా అనే విషయంపై స్పష్టత లేదని, కేసుకు సంబంధించిన వివరాలను అందించడంలో ఈడి పుర్తిగా విఫలమైందని అయన తెలిపారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ సమన్లు పంపడం వెనుక రాజకీయ కుట్ర ఉందని, ప్రతిపక్ష నాయకులను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తూ వేధింపులకు గురిచేస్తూ గొంతు నొక్కే ప్రయత్నం నిరంకుశ మోడీ ప్రభుత్వం చేస్తుందని అయన మండిపడ్డారు. చట్టవిరుద్ధం మరియు రాజకీయ ప్రేరేపితమైన సమన్లను ఈడి తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ లేనిపక్షం దేశవ్యాప్త ఆందోళనలు చేపడుతామని డాక్టర్ దిడ్డి సుధాకర్ హెచ్చరించారు. ఈ ప్రదర్శనలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, మొహమ్మద్ మజీద్, మహిళా విభాగం అధ్యక్షురాలు హేమ జిల్లోజు, మహిళా నేతలు మౌనిక, మంజుల, అధికార ప్రతినిధి విజయ్ పవర్, నేతలు టి. రాకేష్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, కొడంగల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన.. ఎన్ఆర్ఐ ప్రతినిధులు

**- అమెరికా తెలుగు సంఘం మహాసభలకు రావాలని ఆహ్వానం - సేవ డేస్‌కార్యక్రమానికి హాజరు కావాలని విజ్ఞప్తి**





తెలంగాణ బ్యూరో ప్రతినిధి: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని ఈనెల 23న రవీంద్రభారతిలో తెలంగాణ అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే సేవ డేస్‌ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావాలని కోరుతూ...ఆ సంఘం అధ్యక్షులు వంశీ రెడ్డి, ప్రతినిధులు మలిపెద్ది నవీన్,కవితా రెడ్డి,సురేష్ రెడ్డి,గణేష్, జ్యోతిరెడ్డి,మనోజ్ రెడ్డి,దుర్గాప్రసాద్,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.ఈ మేరకు మంగళవారం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో కలిసి ఆహ్వానించారు. డిసెంబర్ 10 నుంచి ఈనెల 23 వరకు రాష్ట్రంలోని మారుమూల గ్రామాల్లో నిర్వహిస్తున్న.. సామాజిక సేవా కార్యక్రమాల గురించి వారు డిప్యూటీ సీఎంకు వివరించారు. వరంగల్ లో 38 కంపెనీల సహకారంతో జాబ్ మేళా నిర్వహించగా 16, 000 మంది హాజరయ్యారని ఇందులో 1500 మంది నిరుద్యోగులను ఎంపిక చేశామని చెప్పారు. అదే విధంగా 2024 మే 24 నుంచి 26 వరకు అమెరికాలోని వాషింగ్టన్ లో నిర్వహించే తెలంగాణ అమెరికా తెలుగు సంఘం మహాసభలకు కూడా రావాలని విజ్ఞప్తి చేశారు.

# కాంటినెంటల్ కాన్సర్ సెంటర్ ప్రపంచ రికార్డు సర్జరీ....

## సరికొత్త డెండ్రిటిక్ సెల్ థెరపీ





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాల్లో ఈ ఘనత సాధించిన మొదటి హాస్పిటల్ కాంటినెంటల్ కాన్సర్ సెంటర్ డాక్టర్స్ టీమ్ కు నా అభినందనలు ప్రపంచవ్యాప్తంగా వైద్యరంగం ఎంతో అభివృాఎద్ధి సాధించినప్పటికీ.. నేటికి కొన్ని మొండి జబ్బులకు మనం వైద్యం అందించలేకపోతున్నాం. సైన్స్ అండ్ టెక్నాలజీతో సరికొత్త చరిత్రలు రాస్తున్నప్పటికీ పూర్తిస్థాయిలో ఇంకా మనం పరిణతి సాధించలేదనే చెప్పాలి. ఆ బాటలోనే ఇవ్వాళ మన కాంటినెంటల్ హాస్పిటల్స్ కాన్సర్ సెంటర్ లో జరిగిన ఈ సరికొత్త కాన్సర్ చికిత్స. భవిష్యత్ లో కాన్సర్ ట్రీట్ మెంట్ లో రాబోతున్న విప్లవాత్మక మార్పులకు శ్రీకారం అని చెప్పొచ్చు. వైద్యరంగంలో రోజు రోజుకు ప్రపంచదేశాలకు ధీటుగా ఎదుగుతున్న మన హైద్రాబాద్ లో, ఇలాంటి ఒక సరికొత్త డెండ్రిటిక్ సెల్ థెరపీ జరగడం, అదీ మా కాంటినెంటల్ టీమ్ చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని అన్నారు.ఒక యువతి అరుదైన, కఠినమైన మెదడు క్యాన్సర్ వ్యాధితో చాలా కాలంగా బాధపడుతోంది. ఎన్నిరకాలుగా వైద్యం అందించినా.. ఆ వ్యాధి మళ్ళీ మళ్ళీ తిరగబెడ్తూ తీవ్రస్థాయికి చేరుకుంది. ఆ సమయంలోనే ఆ యువతి హైద్రాబాద్ లోని మా కాంటినెంటల్ హాస్పిటల్స్ ను సంప్రదించింది.ఆ యువతి వ్యాధిని లోతుగా పరిశీలించిన మా కాంటినెంటల్ కాన్సర్ సెంటర్ డాక్టర్ల బృాఎందం.. ఒక కొత్త విషయాన్ని కనుగొన్నారు. ఆ యువతి జన్యుపరివర్తనలో వచ్చిన మార్పుల వల్ల, ఈ విధమైన మెదడు కాన్సర్ వ్యాధితో బాధపడుతున్నట్టు నిర్ధారణకు వచ్చారు. ఇదే విషయాన్ని ఆ యువతి తల్లిదండ్రులకు, ఇతర కుటుంబసభ్యులకు వివరించారు. అలాగే దీనికి చికిత్స చేసే తీరును కూడా క్షుణ్ణంగా తెలిపారు.డెన్డ్రిటిక్ సెల్ థెరపీ ద్వారా యువతి యొక్క రోగనిరోధక కణాలను, అలాగే యువతిలోని కాన్సర్ సోకిన కణాలను తీసుకుని, రెగ్యులేటరీ ఆమోదించిన పద్ధతిలో వాటినుంచి ఒక వాక్సిన్ ను తయారుచేశాము. అలా తయారుచేసిన వాక్సిన్ ను, ఆ యువతి చర్మానికి ఇంజక్ట్ చేసాము. మేము ఊహించినట్టే ఆ వాక్సిన్ మంచి ఫలితాలను చూపెట్టింది.

# సీసీ రోడ్ల పనులను పరిశీలించిన విజయ రెడ్డి



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని రాజ్ నగర్ హనుమాన్ దేవాలయం వద్ద జరుగుతున్న సిసి రోడ్డు పనులను స్థానికుల విజ్ఞప్తి మేరకు టిపిసిసి ప్రధాన కార్యదర్శి (ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ) ఖైరతాబాద్ డివిజన్ కార్పొరేటర్ పి విజయ రెడ్డి జిహెచ్ఎంసి డి చైతన్య ఏఈ చరణ్ తో కలిసి పరిశీలించి వర్షపు నీరు పోవుటకు ఔట్లెట్ లేనందున వర్షపు నీటి పైపులైను పూర్తిగా తొలగించాలని, నాచురల్ స్లోప్ లో వర్షపు నీరు వెళ్లేలా రోడ్డు వేయాలని అవసరంలేని వర్షపు నీటి పైపులైను తొలగించాలని ప్రజలకు ఇబ్బంది లేకుండా నాచురల్ స్లోప్ లో రోడ్డు వేసి దానికి శాశ్వత పరిష్కారం చూపించాలని జిహెచ్ఎంసి అధికారులను పి విజయ రెడ్డి కోరారు కార్యక్రమంలో స్థానికులతో పాటు తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మరో త్రాగునీటి డ్రింక్ ప్రైమ్ యూనిట్ ప్రారంభం



హైదరాబాద్ మేజర్ న్యూస్: డ్రింక్‌ప్రైమ్ తాజాగా హైదరాబాద్‌లో యూనిట్‌ను ప్రారంభించింది.టెక్నాలజీ ఆధారంగా నీటిని శుద్ధి చేసి కొనుగోలుదారులకు అందిస్తున్న వ్యూహాత్మక వ్యాపార విస్తరణలో భాగంగా ప్రజలకు స్వచ్ఛమైన, శుభ్రమైన తాగునీరును అందించడానికి మరో కొత్త యూనిట్‌ను నెలకొల్పినట్టు. ఈ సంస్థ 2016లో టీ-హబ్ వేదికగా ప్రారంభమై. డ్రింక్‌ప్రైమ్ హైదరాబాద్‌లో ఈ ఏడాదిలోనే 60% అద్భుతమైన వృాఎద్ధిని సాధించింది. మా బృాఎందాన్ని పెంచడం ద్వారా, మా తయారీ సామర్థ్యాలను పెంపొందించడం ద్వారా మరియు స్వచ్ఛమైన తాగునీటి కోసం ఎప్పటికప్పుడు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి మా కార్యకలాపాలను పెంచడం ద్వారా వచ్చే ఏడాదిలోగా హైదరాబాద్‌లో లక్ష ఇండ్లకు సేవలను అందజేయాలని లక్షంగా పెట్టుకున్నాము అని కంపెనీ కో-ఫౌండర్, సీఈవో విజేందర్ రెడ్డి తెలిపారు.

# ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని అభినందించిన గంజి శ్రీనివాస్ నేత



హైదరాబాద్, మేజర్ న్యూస్: వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు అభినందించారు.వనపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన సందర్భంగా తూడి మేఘారెడ్డి ని జూబిలిహిల్స్ పెద్దమ్మ గుడిలో నిర్వహించిన కార్యక్రమంలో కలిసి అభినందనలు తెలిపిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు.వనపర్తి నియోజకవర్గాన్ని అభివృాఎద్ధి దశలో ముందుకు తీసుకెళ్లాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కుకుడాల బాలకృాఎష్ణ, అగ్గన్నగారి శివారెడ్డి, వావిల్లా కోటేశ్వర్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు,గంజి గోపాల్ ఈనాడు ఏజెంట్, జావీద్ ఖాన్,ఉపేందర్ వర్మ, రాము, ఓ యు జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

# పెండింగ్ పనులపై త్వరలో దృష్టి.. అభివృద్ధిని వేగవంతం చేసేందుకు చర్యలు

## ప్రజలకు నిరంతరం సేవలు అందించేలా కార్యాలయం కార్యకలాపాలు : సికింద్రాబాద్ ఎంఎల్ఏ పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: నియోజకవర్గంలో ఎన్నికల ప్రక్రియ కారణంగా నిలిచిన అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా చర్యలు తీసుకుంటామని సికింద్రాబాద్ ఎంఎల్ఏ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. జీహెచ్ఎంసి సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ రజిత నేతృత్వంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారుల బృందం నూతన ఎమ్మెల్యేగా ఎన్నికైన పద్మారావు గౌడ్‌ను మంగళవారం సీతాఫలమండి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ త్వరలో వివిధ విభాగాల అధికారులతో సమావేశమై వివిధ అభివృద్ధి పనులను పురోగతిని సమీక్షిస్తామని తెలిపారు. సీతాఫలమండిలోని తమ కార్యాలయం నిరంతరం ప్రజలకు అందుబాటులో నిలుస్తోందని ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ఈ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు శ్రమించానని, అందుకే ప్రజలు తనను ఆదరించారని పద్మారావు గౌడ్ అన్నారు. కాగా పద్మారావు గౌడ్ ను పలువురు నేతలు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి ఘనంగా సత్కరించారు. కార్పొరేటర్‌లు సామల హేమ, కంది శైలజ లతో పాటు కంది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# గీతా జయంతిలో విజేతులకు టిటిడి బహుమతి ప్రదానోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ హైదరాబాద్ ఆధ్వర్యంలో గీతా జయంతి పురస్కరించుకుని మంగళవారం టీటీడీ కళ్యాణ మండపం బాలాజీ భవాని హిమాయత్ నగర్లో భగవద్గీత కంఠస్థ పోటీలు హైదరాబాద్ జిల్లాకు సంబంధించినవి నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో ఆరు ఏడు తరగతుల విభాగంలో ప్రథమ బహుమతి జె.త్రిపుర పదవ స్కూల్, ద్వితీయ బహుమతి టి.వంశీ దత్త ఆరవ తరగతి భవన్స్ స్కూల్, తృాఎతీయ బహుమతి టి. కాశ్యప్ ఏడవ తరగతి టీటీడీ వేద పాఠశాల కీసరగుట్ట, 8 9 తరగతుల విభాగంలో ప్రథమ బహుమతి అక్షయ కృాఎష్ణ తొమ్మిదవ తరగతి భవన్ స్కూల్, ద్వితీయ బహుమతి శ్రీ స్తుతి పురోహిత్ 8వ తరగతి శ్రీ రామకృాఎష్ణ విద్యాలయం, తృాఎతీయ బహుమతి కే మనస్వి 9వ తరగతి జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్ గెలుపొందారు. సంపూర్ణ భగవద్గీత విభాగములో 18 సంవత్సరాల లోపు వారిలో ప్రథమ బహుమతి కే నేహానందిని హిందూ పబ్లిక్ స్కూల్ 10 సంవత్సరములు, ద్వితీయ బహుమతి నవ్య శ్రీ గౌతమ్ పబ్లిక్ స్కూల్ 9 సంవత్సరములు, బహుమతి భవ్య శ్రీ గౌతమ్ పబ్లిక్ స్కూల్ పది సంవత్సరములు, 18 సంవత్సరములు పై విభాగములో ప్రథమ బహుమతి డి సంధ్య నాలుగు సంవత్సరములు దిల్సుక్నగర్, ద్వితీయ బహుమతి అనురాధ 53 సంవత్సరములు నేరేడ్మెట్ సికింద్రాబాద్, తృాఎతీయ బహుమతి డి పద్మజ 48 సంవత్సరములు గచ్చిబౌలి గెలుపొందారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణయితలుగా విశ్వేశ్వరరావు, కేశవమూర్తి యముబాల ,సదాశివరావు ,చెరువు పినాకిపాని శర్మ, పద్మావతి రామలక్ష్మి గాయత్రి ,డాక్టర్ సుజనా రంగి సత్యనారాయణ వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానములు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రమేష్ కుమార్ , టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ వైస్ ప్రెసిడెంట్ త్రినాథ్ బాబు ,సహాయ కార్య నిర్వహణ అధికారి చతుర్వేదల సత్యనారాయణ ప్రోగ్రామ్ అసిస్టెంట్ గూడూరు హరినాథ్ పాల్గొని బహుమతి ప్రధానం చేయడం జరిగింది. నగరం లోని అన్ని ప్రాంతాల నుండి పోటీదారులు పాల్గొనడం జరిగింది,

# కార్పొరేట్ విద్యా దోపిడీని నియంత్రించాలి

## ▶▶ పేదలకు విద్య దూరం కాకుండా, ఆర్థిక భారం కాకుండా చూడాలి ▶▶ ప్రైవేట్ ఉపాధ్యాయుల శ్రమ దోపిడీని అరికట్టాలి ▶▶ కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపేదలు, మధ్య తరగతి తల్లిదండ్రులకు మోయలేని భారంగా మారిన ప్రైవేట్, కార్పొరేట్ ఫీజుల దోపిడీని అరికట్టి, అధికారికంగా గుర్తించబడ్డ పేదలందరికి ఫీజులు చెల్లించాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జెఎసి నూతన తెలంగాణ ప్రభుత్వాన్ని కోరింది. ప్రతి పాఠశాలలో పేదలకు ప్రవేశాలు కల్పించాలని,సంతలో సరుకైన తెలంగాణ విద్యను సత్వరమే ప్రక్షాళన చేయాలని, గత పాలకులు తొమ్మిదేళ్ల నుండి ఫీజుల నియంత్రణ కమిటిలు ఏర్పాటు చేయకుండా కార్పొరేటర విద్యా వ్యాపారులకు కాపలా కుక్కలుగా గత నియంతృత్వ నిరంకుశ పాలకులు పని చేశారని జెఎసి సభ్యులు మండిపడ్డారు. మంగళవారం జరిగిన సమావేశంలో జెఎసి చైర్మన్ చెన్నోజు శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రమజీవుల సంపదను కార్పొరేట్ విద్యా వ్యాపారుకలు దోచిపెట్టి అనేక మంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమయ్యారని, అధికారికంగా గుర్తించబడ్డ పేదలు, తమ పిల్లలు నియంత్రణలేని ఫీజులతో దోపిడీకి గురవుతుంటె నియంత్రణ కమిటిలు బాధ్యత లేకుండా వ్యవహరించాయని ఆరోపించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను బలహీనపరిచి, పేదలకు నాణ్యమైన విద్య దూరం చేసిందన్నారు. తల్లిదండ్రులు చెల్లించే పాఠశాల, ఇంటర్ కళాశాల ఫీజుల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వాలు రియంబర్స్‌మెంట్ ఇచ్చే ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులకు టి.ఎ.ఎఫ్.ఆర్సీ కమిటి ఏర్పాటు చేసిద్వంద నీతిని అవలంబించిందన్నారు. గత ప్రభుత్వాలు 2017 ఆచార్య తిరుపతిరావు కమిటి వేసి ఇచ్చిన నివేదక అమలు పలు వివాదాలతో నిలిచిపోయేలా చేసిందని, 2022లో రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా మంత్రి వర్గ ఉప సంఘం ఫీజులు నియంత్రణకై చట్ట రూపకల్పనకు అధికారులకు ఆదేశాలు జారీ చేసి నీటి మూటలుగానే ఫీజులను నియంత్రణ మిగిలిందని పరోక్షంగా విద్యా క్యాపిటల్ లిస్టులకు కుక్కలుగా పని చేశాయన్నారు. ప్రభుత్వ విద్యా విధానంలో అంతరాలు కొనసాగుతున్నాయని, విద్య యొక్క నాణ్యత స్థాయి అందరికి ఒకే విధంగా అందాలన్నదే భారత రాజ్యాంగ లక్ష్యమని, రాష్ట్రంలోఅధికారికంగా గుర్తించబడ్డ పేదలు తల్లిదండ్రులు, బిడ్డల బంగారు భవిష్యత్తు కోసంఆస్తులు, నగలు, పశుసంపద అమ్మి అప్పులు చేసి ఫీజులు చెల్లిస్తున్నారని గత ప్రభుత్వాల నియంత్రణ కొరవడి ఇష్టారాజ్యాంగ ఫీజులను అడ్డు అదుపు లేకుండా పెంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నారని వివరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సత్వరమే సంతలో సరుకైన విద్యను సత్వరమే ప్రక్షాళన చేసి ప్రతి పాఠశాలలో పేదలకు ప్రవేశం కల్పించాలని, నారాయణ, శ్రీ చైతన్య లాంటి విద్యా సంస్థలను తెలంగాణ పొలిమేరలు దాటించి కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడి అరికట్టి పేదలకు విద్య ఆర్థిక భారం కాకుండా, ప్రైవేట్ ఉపాధ్యాయులు శ్రమ దోపిడి, వెట్టి చాకిరికి గురి కాకుండా సరైన వేతనాలు అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గంగుల నరసింహారెడ్డి, వెంకటేష్, ఏం. యాదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే ముంపు సమస్యకు పరిష్కారం

## - బానోత్ సుజాత నాయక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్: హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ భానుత్ సుజాత నాయక్ హస్తినపురంలో జరుగుతున్న స్ట్రాటజీకు నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువను పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ప్రజలకు తొందరగా అందుబాటులోకి తీసుకురావాలని సదరు కాంట్రాక్టర్ ను కోరడం జరిగింది . డివిజన్ పరిధిలోని కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృాఎద్ధి చేయడమే తన లక్ష్యమని, కాలనీలలో నెలకొన్న సమస్యలు తన దృాఎష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని అన్నారు. చేపట్టిన పనులు పూర్తయినట్లైతే డివిజన్ పరిధిలోని చాలా కాలనీలకు వరద ముప్పు తగ్గుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్ట్రాటజిక్ నాలా డెవలప్మెంట్ ప్రోగ్రాం అసిస్టెంట్ ఇంజనీర్ సాగర్ స్థానిక నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నరసింహ ,మమత ,మల్లేష్ గౌడ్, మనలిన్ తదితర కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఇరుముడితో శబరిమలై బయలుదేరిన స్వామివంగా మధుసూదన్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్:కార్తీక మాసమున అయ్యప్ప మాల ధరించి మండల దీక్ష పూర్తి చేసుకొని మంగళవారం కర్మన్ ఘాట్ శ్రీ హరిహర క్షేత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో రంజిత్ తంత్రి స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కట్టి శ్రీవ్మల్ల బయలుదేరిన ఆలయ వ్యవస్థాపకులు – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి . కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ డైరెక్టర్ విజ్జేశ్వర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తిరుపతి బిజెపి చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు పోరెడ్డి రవీందర్ రెడ్డి, తిరుపతి, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, వేణు గౌడ్, పాల్గొన్నారు.



శృతిలయ అకాడమీ/సీల్ వెల్ కార్పొరేషన్ ఆధ్వర్యం లో మల్లు రవి కాంగ్రెస్ నేత అభినందన సత్కారం చేశారు. ఈ కార్యక్రమం రవీంద్రభారతి లో జరిగింది. సుబ్బారావు;డాక్టర్ బొక్కా భీమ్ రెడ్డి;యలమంచిలి జగదీష్;వై.విజయ కుమార్; కొలేటి దామోదర్;రఫీ;కుసుమ భోగరాజు; తాటి కొండ పట్టాభి;రామ కృాఎష్ణ;రామ చందర్ రావు;శివ కుమార్ లు అతిధులుగా హాజరయ్యారు.నవ రస గాయని ఆమని ఈ కార్య క్రమాన్ని నిర్వహించారు. సుభాష్;శ్రీనివాస్;రాజన్;వెంకటేశ్వర రావు;స్వర కల్యాణి;అరుణ రామ్;కార్తికేయ వల్లి–సీల్ వెల్ సస్వరాలు శీర్షికన సినీ సంగీత విభావరి మధురంగా సాగింది.

## యువతను తప్పుదారిపట్టిస్తున్న బిగ్‌బాస్ షోను శాశ్వతంగా నిషేధించాలి : సి.ఆర్. స్వరూపారాణి



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః నేటి యువతను తప్పుదారిపట్టిస్తున్న బిగ్‌బాస్ షోను శాశ్వతంగా నిషేధించాలని,ఈ షోలో పాల్గొన్న వారు అభిమానం వెర్రితలలుపట్టి,కోపంతో ఆర్టీసి బస్సులపై రాళ్ళదాడికి,రోడ్డుగుండా వెళ్ళేవారిని చితకబాదడం,పోలీసులమీద రాళ్ళు విసరడంవంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన బిగ్‌బాస్ షో యాజమాన్యంమీద ఏలాంటి జాగ్రత్తలు తీసుకోనందున,వీరిమీద పి.డి. యాక్టు నమోదుచేసి, ఆర్టీసి బస్సులు, ఇతరులమీద జరిగిన భౌతిక దాడులు,ఇతర నష్టాలకు సంబంధించి,తగిన నష్ట పరిహారాన్ని బిగ్‌బాస్ షో యాజమాన్యంనుంచి వసూలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ సంఘ సేవకురాలు,జన్మభూమి మహిళా మండలి నాయకురాలు సి.ఆర్. స్వరూపారాణి డిమాండ్ చేశారు. మంగళవారం విజయనగర్‌కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగిస్తూ బిగ్‌బాస్ షోవల్ల యువత మరింత గాడితప్పి,తమ బంగారు భవిష్యత్తును చేతులారా నాశనం చేసుకుంటున్నారని,ఈ షో యువత పాలిట శాపంగా మారిందని,వీటివల్ల యువత ఏమాత్రం తమ బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దేకాదని,ఈ షోవల్ల, చాలా మంది సోమరిపోతులుగా,డ్రగ్స్‌వంటి దురవ్యసనాలకు బానిసలుగా మారిపోతున్నానని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ షోను నిర్వహిస్తున్నవారిమీద వెంటనే రాష్ట్ర ప్రభుత్వం,పోలీసు యంత్రాంగం స్పందించి,ఇకనుంచి ఏక్కడకూడ బిగ్‌బాస్ షోను నిర్వహించకుండ పూర్తిగా నిషేధం విధించాలని,రహస్యంగా ఫామ్ హౌజ్ ఇతర ప్రాంతాల్లో నిర్వహించిన వారిమీద పి.డి. యాక్టును నమోదు చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న బాగ్‌బాస్ షోవల్ల యువత తల్లిదండ్రులు ఎంతో మానసిక భయాందోళనకు గురికావడమేగాక, తమ బిడ్డల భవిష్యత్తు తప్పుదారిపడుతున్నందుకు మనోవ్యధకు గురిఅవుతున్నారని ఆమె ఆవేదనను వ్యక్తం చేశారు. రాష్ట్రంలో డ్రగ్స్ అమ్మకాలు పెరగడానికి నాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం నిర్లక్ష్యం,అశ్రద్ధతోపాటు మాజీ మంత్రి కె.టి.ఆర్.కూడ పరోక్షంగా ప్రోత్సహించారని ఆమె ఆరోపించారు. బిగ్‌బాస్ షోకు బానిసలైనవారే అధికంగా డ్రగ్స్ మహమ్మారి మాయలో పడి,పోలీసు కేసుల్లో ఇరుక్కుంటున్నారని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో,నగరంలో డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకు,డ్రగ్స్ మాఫియాను అంతం చేసేందుకు నడుంబిగిస్తున్నందుకు తాను ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మహిళల తరపున అభినందనలు తెలియజేస్తున్నట్లు,నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డికూడ డ్రగ్స్ మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు కఠినంగా వ్యవహరిస్తున్నందున,తక్షణమే బిగ్ బాస్ షోమీద నిషేధంను పూర్తిగా నిషేధిస్తే,నేటి యువత భవిష్యత్తును చక్కదిద్దినట్లు వారు అవుతున్నారని,యువత తల్లిదండ్రులుకూడ రాష్ట్ర ప్రభుత్వానికి, పోలీసులకు ఎంతో రుణపడి ఉంటారని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షప్ పోటీలో బంగారు పతకాన్ని సాధించిన ప్రదీప్‌కుమార్‌ను సత్కరించిన ముజీబ్‌హుస్సేనీ

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరష్యా దేశంలో జరిగిన ప్రపంచ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలో భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించిన తెలంగాణ రాష్ట్ర ట్రేజరి శాఖ ఉద్యోగి ప్రదీప్‌కుమార్ తన క్రీడా నైపుణ్యంతో మూడు బంగారు పతకాలు సాధించి, దేశానికి పేరు,ప్రతిష్టలు తీసుకురావడం ఎంతో అభినందనీయమని టి.ఎన్.జి.ఒ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎస్.ఎం.ముజీబ్‌హుస్సేనీ అన్నారు. మంగళవారం నాంపల్లి గృహకల్పలోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ప్రత్యేకంగా ప్రదీప్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. అనంతరం ముజీబ్‌హుస్సేనీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి,భారతదేశానికి పేరు తెచ్చిన ప్రదీప్‌కుమార్ రానున్న రోజుల్లో మరిన్ని పతకాలు సాధించాలని ఆ భగవంతున్ని కోరుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘ నాయకుడు పర్వతాలు, సభ్యులు కె.ఆర్. రాజ్‌కుమార్ ,కె.శ్రీనివాస్,బి.శంకర్,వైదిక్,ముఖీం,ఆయూష్ చారి,మిత్రులు ఉస్మాన్ అలీ ఉస్మాని,ఏ.పి.ఆర్.ఓ.మహ్మద్ వహీద్ పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే పండుగ క్రిస్మస్ : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



జీడిమెట్ల మేజర్ న్యూస్ :130–సుభాష్ నగర్ డివిజన్ అవురూప కాలనీలో గల చర్చ్ ఆఫ్ ఎటర్నల్ లైఫ్ లో పాస్టర్ లవ్ పౌల్, ఉదయ్, కీర్తన్ ల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ ఈ భూమి పైకి ఏసుప్రభు రాకను స్వాగతిస్తూ క్రైస్తవ సోదరులు నెల రోజులపాటు అత్యంత భక్తిశ్రద్ధలతో జరువుకునే పండుగ క్రిస్మస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, యూత్ నాయకులు నదీమ్ రాయ్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మి నారాయణ, అవురూప కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గణేష్, ప్రధాన కార్యదర్శి వల్లభనేని రమణ, నాయకులు శేషాచారి, శ్యామ్, మహిళలు నాగలక్ష్మి, సీతామహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అన్నగా పాలనను కొనసాగించిన నేత కేసీఆర్ : ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ బిఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసిఆర్ ఆడపడుచులకు అన్నగా నిలిచినా తన మానసపుత్రిక కళ్యాణ లక్ష్మి పథకం లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మంజూరైన 202 కళ్యాణలక్ష్మి చెక్కులలో 50 చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేళ్ల కాలంలో నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా బిఆర్ఎస్ ప్రభుత్వము పాలనను చేపట్టిందన్నారు. ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడిన చెక్కుల పంపిణీ కార్యక్రమం నేడు పూర్తిచేశామన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుందిగల్ మేజర్ న్యూస్ : గతంలో ఇద్దరు సీఎంల కేబినేట్‌లో పని చేసిన అనుభవం ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ సర్కారు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు అప్పగించింది. 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో గడ్డం ప్రసాద్ మంత్రిగా పనిచేశారు. 2012లో సీఎంగా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లోనూ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. కాగా మంగళవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కర్నాటక మంత్రి బోసు రాజును, తెలంగాణ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన గడ్డం ప్రసాద్ కుమార్ లను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నర్సారెడ్డి భూపతిరెడ్డి వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి భవిష్యత్తులో మరెన్నో పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## చేనేత రంగానికి ఆపన్నహస్తాన్ని అందించండి

### మంత్రి తుమ్మలకు బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్



హైదరాబాద్, మేజర్ న్యూస్: గత తొమ్మిదేళ్లుగా చేనేత రంగంలో పేరుకుపోయిన అనేక సమస్యలను శీఘ్రగతిన పరిష్కరించాలని చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను బిసి రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ నేతృత్వంలో సమితి కేంద్ర కమిటీ సభ్యులు మంగళవారం సెక్రటేరియట్లో కలిసి విజ్ఞప్తి చేశారు.. తొమ్మిదేళ్లుగా చేనేత సహకార సంఘ ఎన్నికలు నిర్వహించబడకుండా వ్యవస్థ నిర్వీర్యమయ్యిందని, లోపాలను ప్రశ్నించే గొంతుక లేకుండా ఈ వర్గపు నాయకత్వాన్ని గత ప్రభుత్వం అణచివేసిందని పేర్కొన్నారు.గడచిన తొమ్మిదేళ్లలో లో మృతి చెందిన చేనేత రంగపు కుటుంబాలను ఆదుకున్న నాథుడు కరువయ్యాడని , వెంటనే బాధిత కుటుంభాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, సొంత ఇంటిని కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.. చేనేత రంగంలో నకిలీలు విజృంభిస్తున్న తరుణంలో తెలంగాణ రాష్ట్రంలో విధిగా హ్యాండ్లూమ్,సిల్క్ మార్కులను వినియోగింపజేసి వినియోగదారులకు నమ్మకాన్ని పెంపొందించేలా ప్రభుత్వం ఈ రంగానికి అండగా ఉండాలన్నారు.. షాపింగ్ మాల్ లో మోసాలను కట్టడి చేసి వినియోగదారులకు నాణ్యమైన పట్టు చీరలు, చేనేత చీరలను అందజేసే టెస్కో షోరూమ్లను ప్రతి జిల్లాలో అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.. ఈ కార్యక్రమంలో బిసి రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్, యువ నాయకులు పైరసాని దుర్గేష్ మడత కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ హాలు కేటాయించాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి



హైదరాబాద్, మేజర్ న్యూస్: తిరువూరు పట్టణం మండలంలో మూడు వేల మందికి పైగా కలిగి ఉన్న విశ్వబ్రాహ్మణులకు కమ్యూనిటీ భవన నిర్మాణం కొరకు ప్రభుత్వం స్థలం కేటాయించాలని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తోలేటి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని, సంక్షేమ పథకాలతో ప్రజలు ఎంతో లబ్ధి పొందుతున్నారని తెలిపారు. అదే విధంగా విశ్వబ్రాహ్మణులకు కూడా లబ్ధి చేకూరుతుందని, విశ్వబ్రాహ్మణ సోదర, సోదరీమణులు వారి యొక్క సమస్యలు చర్చించుకోవడానికి కమ్యూనిటీ భవనం నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మించుకోవడానికి స్థలం కేటాయించాలని సంఘీయుల తరపున కోరుతున్నట్లుగా తెలిపారు. ఈకార్యక్రమంలో వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆర్ఆర్‌కె చారి, సంఘం ప్రతినిధులు రమేశ్ మాస్టర్, అక్కినిపల్లి ఆచారి, పమ్మి బ్రహ్మచారి, రామడుగు శ్రీనివాసరావు, బెజ్జంకి నాగాచారి, నంచర్ల మనుబ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప ఇరుముడి పూజ

### ★ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 19): కడ్తాల్ మండల కేంద్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయంలో మంగళవారం అయ్యప్ప మాలధారణ గురుస్వామి చందర్, ముకుంద ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడిపూజ, ఇరుముడి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అయ్యప్ప మాలధారణ భక్తులు, గురుస్వాములు, స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మి నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన శ్రీశైలం, వెంకటేష్, బాల్‌రాజు గురుస్వాములు, అయ్యప్ప మాలధారణ భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజ హితాన్ని కాంక్షించి ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని కోరారు. అనంతరం మాలధారణ భక్తులు ఇరుముడులతో శబరిమల యాత్రకు బయలుదేరారు.

# జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీలో ఘనంగా డా.భరత్‌రెడ్డి స్మారకోపన్యాసం



హిమామత్ నగర్,మేజర్ న్యూస్ : హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ( హెచ్ఏటి) మరియు జిమ్స్ హోమియోపతిక్ మెడికల్ కాలేజీల సంయుక్త ఆధ్వర్యంలో డా.భర్రతెడ్డి స్మారకోపన్యాస వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈమేరకు మంగళవారం షంషాబాద్లో జిమ్స్ మెడికల్ కాలేజి ఆడిటోరియంలో జరిగిన ఈవేడుకల్లో హెచ్ఎంఏటి అధ్యక్షులు డా.కె.గోపాలకృ ష్ణ చేసిన స్వాగతోపన్యాసంలో డా.భర్రతెడ్డి హోమియోపతి వైద్యునిగా చేసిన అపార సేవలను కొనియాడారు.ఆయన పేరుమీద ప్రతి ఏటా తాము స్మార కోపన్యాసం నిర్వహించడం ఎంతో గర్వకారణంగా ఉందని పేర్కో న్నారు. అనంతరం సంస్థ ప్రధానకార్యదర్శి డా.జి.దుర్గా ప్రసాద్ రావు మాట్లాడుతూ... హెచ్ఎంఏటి నిర్వహించే వైద్య మరియు ఇతర సేవల గురించి ప్రసంగించారు.ఈ స్మారకోపన్యాసంలో డా.అన్నపూర్ణ,డా.సాయిశ్యాఎతిలు ' బిహేవియరల్ ప్రాబ్లమ్స్ ఇన్ చిల్డ్రన్స్ ' అనే అంశం పై ప్రసంగించారు.దీనికి సమన్వయకర్తగా డా.గోపాలకృష్ణ వ్యవహరించి వారు తెలిపిన అంశాలను విఫలంగా వివరించారు.కాన్సర్ వ్యాధి చికిత్స గురించి సీనియర్ వైద్యులు డా.మధు వారణాసి ప్రసంగించగా , జిమ్స్ కాలేజి ప్రొఫెసర్ డా.విశాల్ దేశ్పాండే అలోపేషియా అనే వ్యాది పై ప్రసంగించారు.గౌవరవ అతిధులుగా జిమ్స్ హెల్త్ కేర్ డైరెక్టర్ డా.నవీన్ గవాస్కర్ ,హోమియో కాలేజీ ప్రన్సిపాల్ ప్రో.డా.ఎన్.సి. ధోరేలు పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో ఆయుష్ విభాగం పూర్వ అదనవు సంచా లకులు (హోమిమమో) డా.శివశంకర్ ప్రత్యేకంగా డా.భర్రతెడ్డికి నివాళులు అర్పించారు.ఈ వేడుకల్లో హెఎంఏటి ప్రోగ్రామ్స్ కో కన్వీనర్ డా. వేణుగోపాల్,ఉపాధ్యక్షులు డా.మాణిక్ ప్రభు, డా.ఆనంద్రావు, డా. రఘు రామ్,జిమ్స్ కాలేజి ప్యాకల్టీ ,యుజి,పీజి విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేత బెజ్జంకి రాజేష్ జన్మదిన వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధనగర్ డివిజన్ బీఆర్ఎస్ నేత బెజ్జంకి రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయన ను పద్మారావు గౌడ్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నేత కంది నారాయణ, కార్పొరేటర్ కంది శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఫెర్నాండెజ్ హాస్పిటల్స్ కొత్త ఔట్ పేషెంట్ క్లినిక్ ప్రారంభం

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : తల్లి, నవజాత శిశు సంరక్షణ కోసం ఫెర్నాండెజ్ హాస్పిటల్స్ ఓ కొత్త క్లినిక్ హైదరాబాద్ లో ని నెక్లెస్ రోడ్డులో ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా యూఎస్ కాన్సులెట్ జెన్నిఫర్ లార్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్, డాక్టర్ ప్రమోద్ గడ్డం, తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. 40,000 చదరవు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఫెర్నాండెజ్ క్లినిక్ దేశంలో అతిపెద్ద ఔట్ పేషెంట్ క్లినిక్‌లలో ఒకటి. ప్రసూతి, గైనకాలజీ, మిడ్‌వైఫరీ, ఫీటల్ మెడిసిన్, నియోనాటాలజీ/పీడియాట్రిక్స్, జెనెటిక్స్, ఫీజియోథెరపీ, వంటి అనేక రకాల సేవలను అందిస్తోంది. అనస్థీషియా అవసరాన్ని నివారించడంలో సహాయపడటానికి ఒక రోజు ఆఫీస్ ప్రొసీజర్స్ వంటి గైనకాలజీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయి. సందర్భంగా ముఖ్య అతిధి జెన్నిఫర్ లార్సన్ మాట్లాడుతూ ఈ క్లినిక్ జంట నగరాల్లో తల్లి మరియు నవజాత శిశు సంరక్షణ సేవలను అందించడానికి ఫెర్నాండెజ్ చేస్తున్న ప్రయత్నాలలో ఒక ముఖ్యమైన మైలురాయి అని చెప్పారు. డాక్టర్ ఎవిటా ఫెర్నాండెజ్, ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఛైర్ పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. రోగులకు వైద్యాన్ని అందించే



డాక్టర్లు, నివుణులతో కూడిన అవుట్‌పేషెంట్ సదుపాయాన్ని అత్యంత నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడం మరియు అత్యాధునిక వైద్య సంరక్షణకు ప్రాప్యతను విస్తరించడం కోసం ఫెర్నాండెజ్ హాస్పిటల్ లక్ష్యంలో భాగంగా ఈ క్లినిక్ ను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు.

# సురభి కళా క్షేత్రమ్ ,వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ నందు



ముషీరాబాద్/మేజర్ న్యూస్ తానా నిర్వహించిన అమ్మ నాన్న గురువు శతక పద్యార్చన ఘనంగా జరిగింది.దీనిలో భాగంగా సురభి కళాక్షేత్రమ్ విద్యార్థులు..శ్రీ చిగురుమళ్ళ శ్రీనివాస్ గారు రచించిన అమ్మ శతకం ,నాన్న శతకం, గురువు శతకాలలోని పద్యాలను 22 మంది సామూహిక గానం చేశారు. వాయిస్ స్పీచ్ వర్క్ షాప్‌డైరెక్టర్ డా .సురభి రమేష్ తో పాటుఈ కార్యక్రమం లో స్వాతిబొలిశెట్టి రచయిత్ర, వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ ట్రైనర్ పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

## నవరంగ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేములకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాలేశ్వరం ప్రాజెక్ట్ లో జరిగిన అవినీతి పట్ల గవర్నర్ కల్పించుకొని, కెసిఆర్ కుటుంబం పై ప్రత్యేక కమిటీతో విచారణ జరపాలని నవరంగ్ కాంగ్రెస్ పార్టీ సికింద్రాబాద్ పార్లమెంట్ కాంటెస్ట్ అభ్యర్థి వేములకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. మంగళవారం బషీర్బాగులోని దేశోద్ధారక భవనంలో తాను విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తమ పార్టీ జాతీయ అధ్యక్షులు జలీల్ ఖాన్ కాలేశ్వరం అవినీతిపై కేసీఆర్ కుటుంబాన్ని విచారించాలంటూ, రాష్ట్ర గవర్నర్ తమిళసై సౌందర్యరాజన్ కు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు. రూ 30 వేల కోట్ల అంచనాతో ప్రారంభమైన ప్రాజెక్టు నిర్మాణం ,లక్ష కోట్లు దాటిందని చెప్పారు. ఇందులో కెసిఆర్ కుటుంబం భారీగా అవినీతి కి పాల్పడిందని వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిట్టింగ్ జడ్జితో కాలేశ్వరం అవినీతిపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో 28 నియోజకవర్గాల్లో పోటీ చేసి ఓటు బ్యాంకును లక్షల్లో నమోదు చేసిందని బహిర్గత పరిచారు. రాష్ట్రంలో రెండు నెలల్లో జరగబోయే పార్లమెంటు ఎలక్షన్లో తమ నవరంగ్ పార్టీ పోటీలోకి దిగుతుందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే కాలేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి సొమ్మును కేసీఆర్ కుటుంబం నుంచి రాబట్టి తెలంగాణ ప్రజలకు పంచుతామని వెల్లడించారు.

# వేల్పూర్ గ్రామం లోని వక్ఫ్ భూమిని ఆక్రమణదారుల నుండి కాపాడండి

## జేఏసీ మైనారిటీ హక్కుల పోరాట ఫోరం ఛైర్మన్ హజ్రా బేగం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం వేల్పూరు గ్రామంలోని 4 ఎకరాల 12 గుంటల వక్ఫ్ భూమికి సరిహద్దుగా గోడ లేకపోవడంతో ఆక్రమణదారులు కబ్జా చేస్తున్నారని జేఏసీ మైనారిటీ హక్కుల ఫోరం ఛైర్మన్ హజ్రా బేగం ఆవేదన చెందారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో ఫోరమ్ సభ్యులు ఎండి షాహిద్ తో కలిసి ఆమె మాట్లాడారు. వేల్పూర్ గ్రామంలోని సర్వే నంబర్ 1299/1,1299/2,1299/3, సీరియల్ నెంబర్ 25279,25280,25281 లలోని మైనారిటీల స్మశాన వాటిక భూమి చుట్టూ గోడ లేకపోవడంతో కబ్జాదారులు ఆక్రమణ చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ భూమి రక్షణ కొరకు రూ. 8 లక్షల నిధులు మంజూరైన ఖర్చు పెట్టకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు. ఈ భూమి రక్షణ కొరకు వక్ఫ్ బోర్డు నుండి బృాఎందం సభ్యులు పరిశీలించి రక్షక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ భూమిరక్షణకై తెలంగాణ వక్ఫ్ బోర్డ్ సీఈవో ఖాజా మొయినద్దీన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని హజ్రా బేగం విజ్ఞప్తి చేశారు.

# కొత్త హెయిర్ ఆయిల్ సంపూర్ణను విడుదల చేసిన పారాచూట్ అడ్వాన్స్‌డ్




హైదరాబాద్, మేజర్ న్యూస్: మారికో లిమిటెడ్ ప్రీమియం హెయిర్ న్యూర్ష్మెంట్ బ్రాండ్ అయిన పారా చూట్ అడ్వాన్స్డ్, కేశ సంరక్షణలో సరికొత్త ఆవిష్కరణ - పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ హెయిర్ ఆ యిల్ను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు తీసుకువస్తోంది. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ కోకోనట్ హె యిర్ ఆయిల్ వినియోగదారుల కు ఒత్తైన, పొడవాటి, నల్లని జుట్టును అందించడంలో తిరుగులేని పరిష్కా రాన్ని అందించడం ద్వారా శిరోజ సంరక్షణలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి సిద్ధంగా ఉంది. ఈ తరహాలో మొట్టమొదటి రకం ఉత్పత్తి కొబ్బరి విశ్వసనీయమైన మంచితనాన్ని ఐదు ప్రత్యేక మూలికలు - ఉసిరి, మందార, అలోవెరా, మెంతి కరివేపాకు వంటి సుసంపన్నమైన లక్షణాలతో మిళితం చేస్తుంది, ఇది మీ శిరోజాలకు అదనవు సంరక్షణని అందిస్తుంది. మారికో లిమిటెడ్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సోమశ్రీ బోస్ అవస్థి ఈ కొత్త ఆవిష్కరణ గురించి తన ఉత్సా హాన్ని పంచుకున్నారు, మారికోలో, ప్రజల జీవితాల్లో నిజంగా మార్పు తెచ్చే ఉత్పత్తులను రూపొందించ డంలో మేం చాలా గర్వపడుతున్నాం. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ పరిచయం మా హెయిర్ కేర్ పోర్ట్ ఫోలియోలో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. నేటి వేగవంతమైన జీవనశైలిలో, జుట్టు అందంగా మరియు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎక్స్ ట్రా కేర్' అవసరం. అలాంటి ఎక్స్ ట్రా కేర్‌ను కొబ్బరి పోషక శక్తిని ఐదు అసాధారణమైన మూలికలు -ఆమ్లా, మందార, కలబంద, మేతి, కరివేపాకు తో కలపడం ద్వారా పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ అందిస్తుంది. పారాచూట్ అడ్వాన్స్ డ్ సంపూర్ణ ఇప్పుడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రముఖ రిటైల్ అవుట్లెట్లలో అందుబాటులో ఉంది.



సిటీ సెంట్రల్ లైబ్రరీ గ్రేడ్1 లైబ్రేరియన్ మాధవరం సుబ్బలక్ష్మి చంద్ర శేఖర్ లకుమారుడు విజయ్ ప్రణీత్ అనూష ల వివాహం ఘనంగా జరిగింది.కే.ప్రసన్న రామ్మూర్తి నగర గ్రంథాలయ సంస్థ తొలి ఛైర్మన్;లైబ్రరీ ఉద్యోగులు పాల్గొని నవ దంపతులకుశుభాకాంక్షలు తెలిపారు.ముషీరాబాద్/మేజర్ న్యూస్

# స్వచ్ఛమైన చెరువులుగా తీర్చిదిద్దడమే ధ్యేయం

## ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ





చందానగర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చెరువులను స్వచ్ఛమైన చెరువులుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడమే ధ్యేయమని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం చందానగర్ డివిజన్ పరిధిలోని రాజేందర్ రెడ్డి నగర్ కాలనీలో గల భక్షికుంట చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ మురికి కూపంలాంటి చెరువులను స్వచ్ఛమైన చెరువులుగా తీర్చిదిద్దడమే ధ్యేయమని పేర్కొన్నారు. సమాజ హితంకోసం ఫెనోమ్ పీపుల్ ఐటీ కంపెనీ ముందుకు రావడం చాలా గర్వించదగ్గ విషయమని అభినందించారు. చెరువు సుందరీకరణ, అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధి చైతన్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, నాయినేని చంద్ర కాంత్ రావు , సందీప్ రెడ్డి, అవినాష్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వే నంబర్ 57లో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలి

-ప్రభుత్వ భూమిని కాపాడాల్సిన బాధ్యత అధికారులదే -కబ్జాదారులు వత్తాసు పలుకుతున్న అధికారులు.

-చర్యలు తీసుకోకుంటే కార్యాలయాలను ముట్టడిస్తాం : బీజేవైఎం నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ శంశీగూడ పరిధిలోని సర్వే నంబర్ 57 ప్రభుత్వ భూములలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు.బీజేవైఎం డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేవైఎం నేషనల్ ఆఫీస్ కోఆర్డినేటర్ కుమార్ యాదవ్, సీనియర్ నాయకులు కేశవ రావు స్థానిక నాయకులతో కలిసి ప్రభుత్వ భూములలో వెలిసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కు మంగళ వారం వినతి పత్రం అందజేశారు. అనంతరం కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఉన్న ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమంగా రాత్రికి రాత ఇండ్లను నిర్మిస్తున్న అధికారులు పట్టించుకోకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన ప్రభుత్వ అధికారులే కబ్జాదారులకు అమ్ముడుపోయి యేదేచ్ఛగాసాగుతున్న అక్రమ నిర్మాణాల దందాకు వత్తాసు పలకడం శోచనీయమన్నారు. కోర్టు ఉత్తర్వులు వచ్చిన, స్పీకింగ్ ఆర్డర్స్ ఉన్న నిర్మాణాలను ఎందుకు తొలగించలేదని ఆయన అధికారులను ప్రశ్నించారు..?సర్వే నంబర్ 57 ప్రభుత్వ భూములైన దత్తాత్రేయ కాలనీ పక్కన, రైతు బజార్ వెనకాల, అలాగే శంశీగూడ ప్రాంతాలలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని లేకపోతే జిహెచ్ఎంసి కార్యాలయాన్ని, రెవెన్యూ కార్యాలయాన్ని ముట్టడించి ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. డివిజన్ లో నెలకొన్న పలు సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు ఆర్కే చారి, డివిజన్ సెక్రెటరీ శ్రీకాంత్,రమేష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# సమ్మోహనం..!!



సాయి షణ్ముఖ నాట్య నిలయం (హస్తినాపురం) డైరెక్టర్ ఎల్. హర్షినీ ఆధ్వర్యం లో కూచిపుడి నృత్య ప్రదర్శన శిల్పారామం లో కనుల పండువగా జరిగింది. డాక్టర్. అజితా సురభి (శ్రీ వేంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ ఫౌండర్)ముఖ్య అతిథిగా హాజరై హర్షిని ని అభినందించారు. మో మధుకర్ రావు(కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ప్రిన్సిపాల్ – షేక్ పేట);;మోత్కూరు మాణిక్య రావు(పద కవితా కీర్తి పురస్కార గ్రహీత) అతిథులుగా హాజరయ్యారు.

ముషీరాబాద్/మేజర్ న్యూస్ :

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన బిసి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను గ్రేటర్ హైదరాబాద్ బీసీ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా బండారి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం శుభ సూచకమని, బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మంత్రివర్గంలో కూడా సామాజిక న్యాయం పాటించి కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని నిరూపించిందని అన్నారు. ఈసందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువా కప్పి సన్మానించారు.

# ఆటో వాలాల సమస్యలపై దృష్టిపెట్టండి

## కొత్త పర్మిట్లు ఇచ్చి ఆటో డ్రైవర్లను ఓనర్ చేయండి

## రేవంత్ రెడ్డి సర్కార్‌కు మహమ్మద్ మక్కీ వినతి



చార్మినార్, మేజర్ న్యూస్:ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణంతో ఉపాధి కోల్పోతున్న ఆటోవాలను ఆదుకొని వారి సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సీటీ ఆటో మోటార్ క్యాబ్ డ్రైవర్స్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ మహమ్మద్ మక్కీ కోరారు. మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణంతో ఆటోవాలకు ఉపాధి కరువైందని, వారి జీవనోపాధి పెంపొందించేలా కాంగ్రెస్ సర్కార్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వచ్చే కొత్త ఏడాదికి హైదరాబాద్ నగరంలో కొత్తగా 15వేల ఆటో పర్మిట్ లు జారీ చేసి ఆటో డ్రైవర్లను ఓనర్లుగా చేయాలని ఆయన కోరారు. నగరంలోని అన్ని ప్రధాన రహదారుల్లో ఆటోలకు ప్రత్యేక పార్కింగ్ స్థలాలు కేటాయించి వారి పిల్లల చదవులకు కూడా ఉచిత సౌకర్యాలు కల్పించాలని ఆయన కోరారు. అందుకు అనుగుణంగా కార్పోరేట్ ప్రభుత్వ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఆటో వాలాలపై ఫైనాన్సర్ల వేధింపులు తీవ్రమయ్యాయని, వారి నుంచి ఆటో డ్రైవర్లకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. డిజిటల్ పేమెంట్ లో లావదేవీలు కొనసాగించేలా ఆటో ఫైనాన్స్ కంపెనీలపై చట్టం తీసుకురావాలని కోరారు. ఈ చట్టంలేనందున్నా దేశ వ్యాప్తంగా డిజిటల్ పేమెంట్స్ జరుగతున్నా ఆటో ఫైనాన్సర్ మాత్రం నగదు రూపంలో డబ్బు సేకరిస్తూ వడ్డీలపై చక్రవడ్డీలు వేసి వేధిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఇలా వేధింపులకు పాల్పడే వారిపై చర్యలు తీసుకొనే విధంగా డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ ను ఆటో ఫైనాన్స్ కంపెనీలకు తీసుకురావాలని రేవంత్ రెడ్డి సర్కార్ కు ఆయన కోరారు.

# టూ వీలర్ అసోసియేషన్ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



కాప్రా, మేజర్ న్యూస్ కాప్రా సర్కిల్ టూ వీలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం న్యూ ఇండియా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని టూ వీలర్ అసోసియేషన్ వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గొల్లురి అంజయ్య, రహీం, టూ వీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్ కుమార్, కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

## నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని సత్కరించిన హైదరాబాద్ సిటీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃహైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన కొత్తకోట శ్రీనివాసరెడ్డిని మంగళవారం నగర పోలీస్ కమీషనర్ కార్యాలయంలో హైదరాబాద్ సిటీ పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.శంకర్‌రెడ్డి,అసోసియేషన్ సభ్యులు జి.ఎం.ఎస్. విక్టర్,శ్రీశైలంలు మర్యాద పూర్వకంగాకల్సి ఆయనకు ప్రత్యేకంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి శుభకాంక్షలు తెలిపారు.